www.suryaa.com

18వ వసంతంలోకి

# నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 06, జనవరి 2025 పేజీలు - 8



## దాబాల వద్ద

# ఉచిత కంటి పరీక్షలు చేపట్టిన మంత్రి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటిసారిగా నల్గొండ జిల్లాలో జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకుగాను డ్రైవర్లకు దాబాల వద్ద ఉచిత కంటి పరీక్షలతో పాటు, కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వట్టిమర్తి వద్ద ఉన్న దూన్ పంజాబీ ధాబాలో రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా డ్రైవర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే భారత దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే తెలుగు రాష్ట్రాల్లో సైతం ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ప్రతిరోజు 70 నుండి 80 వేల వాహనాలు తిరుగుతాయని ఈ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు మొట్టమొదటి సారిగా ఎవరు చేపట్టని విధంగా వినూత్నంగా డ్రైవర్లకు దాబాలోనే కంటి పరీక్షలు నిర్వహించి ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే తక్షణమే అద్దాలు ఇచ్చే విధంగా జిల్లా యంత్రాంగం, పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నదని, ఇందుకు ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్చంద్ర పవార్లను అభినందించారు. రహదారి ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు వీధిన పడతాయని, ప్రాణాలు కాపాడే ఒక మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గంటల తరబడి దూరప్రాంతాల నుండి భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు నిర్లక్ష్యం వల్ల, అలాగే సమయా భావం, సరైన డబ్బులు లేకపోవడం వంటి కారణాలవల్ల కంటిచూపును నిర్లక్ష్యం చేస్తారని, ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే దాని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఈ ప్రమాదాలను తగ్గించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రహదారులపై ప్రమాదాలు తగ్గించే బాధ్యత డ్రైవర్ల చేతుల్లోనే ఉందని అన్నారు. చిట్యాల, నార్కట్పల్లి పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరిగేందుకు యాక్సిడెంట్ స్పాట్స్ ఉన్నాయని, విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు మే చివరినాటికి టెండర్లు పూర్తిచేసి పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రెండు సంవత్సరాలలో ఆరు లైన్ల పనులను పూర్తి చేస్తామని తెలిపారు. వాహనాల డ్రైవర్లతో పాటు, ఆర్టీసీ డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ భద్రతలను పాటించాలని, సిగ్నల్ వద్ద నియమాలను తూ.చా తప్పకుండా అమలు చేయాలని ఆయన సూచించారు. వట్టిమర్తి దగ్గర ఏర్పాటు చేసినట్లుగానే కోదాడ, మిర్యాలగూడలలో సైతం ఇలాంటి ఉచిత కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. డ్రైవర్లు, వాహనదారులు, ప్రజలు రహదారి నియమాలను పాటిస్తే 70% ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ప్రమాదాల నివారణకు ఉద్దేశించి ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలకు ప్రతీక్ ఫౌండేషన్ తరఫున అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఆయన వెల్లడించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం వల్ల ప్రజలను కాపాడిన వారు అవుతారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిగతా 2లో

# ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ సైబర్ నేరగాళ్ల నుండి బీ కేర్ ఫుల్

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



*నల్గొండ జిల్లా బ్యూరో*

సైబర్ నేరగాళ్ళు స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్మెంట్ /పెట్టుబడి పేరుతో మీతో పలు యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి మిమ్మలను ప్రలోభ పెట్టీ మీ బ్యాంకు అకౌంట్ నుండి సర్వం దోచేస్తారు, జాగ్రత్త. ఈలాంటి సంఘటన నల్గొండ 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసులో ఒక బాధితుడుకి సుమారు 2 కోట్ల రూపాయలు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్‌మెంట్ చేయించి నకిలి అధిక లాభాన్ని చూపి సైబర్ నేరగాళ్లు మోసగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కావున ఇలాంటి ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాను ఆసరాగా చేసుకుని చెప్పే మాటలు, పంపే మెసేజ్‌లు నమ్మి మోసపోవద్దని, సంఘటన జరిగిన వెంటనే సైబర్ నేరాల పై 1930కి కాల్ చేయడం లేదా https://www.cybercrime.gov.in వెబ్సైట్‌లో నమోదు చేయడం లేదా మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్లి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా ఎస్పి చూచించారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ యేకుల రాజారావు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, బీఎస్పీ ఈసీ మెంబర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ దేయంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విధానాలను మహాపురుషుల ఆశయాలను కొనసాగిస్తున్న బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి లక్ష్యంగా ఆకాంక్షల కనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలునాయక్ అమలు చేస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి పట్టణంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి డాక్టర్ ఏకుల రాజారావుని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ చౌహాన్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు యేకుల సురేష్ మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, రవి, శ్రీరాములు ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని చంద్రమౌళి, వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఎన్‌సి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

గర్భిని స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న ఏఎన్‌సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల భవన పనుల నిర్మాణానికి పూజ చేశారు. గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, అంతేకాక ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు అనువుగా ఉండేందుకుగాను ఈ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని, అంతేకాక సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులను, విభాగాలను పరిశీలించారు. పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లి, బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు,స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాలలో డిప్రెషన్ పై పని చేస్తూన్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్ కు ప్రతినెల 15000 రూపాయల పారితోషకం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ డాక్టర్ పొట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి స్థానిక ఐటిఐలో నిర్మాణంలో ఉన్న ఏటీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.



సూర్య

06-01-2025 సోమవారం

# బక్క శంకరయ్య మృతి పార్టీకి తీరని లోటు

## బిజేపి మునుగోడు మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : బక్క శంకరయ్య మృతి పార్టీకి తీరని లోటని బిజేపి మునుగోడు మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య అన్నారు. మండలంలోని పలివెల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బక్క శంకరయ్య శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం బక్క శంకరయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించి కుటుంబ సభ్యులకు రూ. 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనవం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బుడిగ అశోక్ గౌడ్, నియోజవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, జిల్లా నాయకులు కర్నాటి లింగయ్య, బక్క యాదయ్య, నకిరేకంటి నర్సింహ్మ, పగిడాల నాగయ్య, మండల ఉపాధ్యక్షులు చోల్లేటి బ్రహ్మాచారి, కర్నాటి శేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, లోడే నర్సింహ్మ, మండల ప్రధాన కార్యదర్శి ఓడిగా స్వామి, తదితరులు పాల్గోన్నారు.

# సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు చేస్తున్న, కష్టజీవుల గొంతుకగా నినదిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయుటకు ప్రజలు ఆర్థిక సహకారం అందించాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. పెట్రోల్, డిజిల్, నిత్యవసర ధరలను విపరీతంగా పెంచడంతో పేద ప్రజలు బతకలేని దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తంగెళ్ల వెంకట చంద్ర,కొప్పుల నాగమ్మ, చందాల భిక్షం, షేక్ ఖాసీం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, షేక్ సైదా,మాదూరి నరసింహాచారి, చేకూరి తిరపయ్య,తంగెళ్ల గోపరాజు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన మండల అధ్యక్షుడు

మోతె, మేజర్‌న్యూస్ : మోతే మండలం రాయిపహాడ్ గ్రామంలో స్వర్గీయ గండ్రాతి సాయమ్మ చిన్న కర్మలో పాల్గోని పూలు వేసి నివాళులు అర్పించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం

# నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః నియోజకవర్గ గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక ఆదివారం పట్టణ పరిధిలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో జరిగింది. నూతన కార్యవర్గ కమిటీ సమావేశానికి జిల్లా కార్యవర్గ, అధ్యక్ష, కార్యదర్శులు, ఎన్నికల నిర్వాహకులు పాల్గొన్నారు. సమన్వయ సమావేశంలో కార్యవర్గంపై చర్చించి సభ్యులందరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బెల్లంకొండ రాంచందర్, అధ్యక్షులుగా తుమ్మల శ్రీనివాస్‌గౌ,ప్రధాన కార్యదర్శిగా మొక్క రమేష్, కోశాధికారిగా పెండెం రాంబాబు,ఉపాధ్యక్షులుగా దాసు అంజయ్య పెండెం సైదులు,కారింగుల కృష్ణమూర్తి, అసోసియేట్ అధ్యక్షులుగా దొంతగాని పుల్లయ్య, సహాయ కార్యదర్శిగా రౌతు సత్యనారాయణ,బత్తిని హుస్సేన్, కాసాని హైమావతి,యరగాని గోవిందు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పెండం మురళీ, ఆర్గనైజనింగ్ మహిళా కార్యదర్శిగా పెండెం నాగమణి గౌడ్‌లను జిల్లా కమిటీ ఆమోదం మేరకు ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా కౌన్సిలర్లుగా కుక్కడపు సైదులుగౌడ్,నేలపట్ల సత్యనారాయణ, రావుల రాంబాబు, బూర వెంకటేశ్వర్లు, బుడిగ గోవిందయ్య, చీకూరి అనిల్, బెల్లంకొండ శ్రీనివాస్, గండు వీరస్వామి,మామిడి లక్ష్మణ్ గౌడ్‌లను ఎంపిక చేసినట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు.

# దాబాల వద్ద ఉచిత కంటి పరీక్షలు చేపట్టిన మంత్రి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ లారీ డ్రైవర్లు దూర ప్రాంతాల నుండి ప్రయాణం చేస్తూ గంటల తరబడి వాహనాలు నడుపుతుంటారని, సమయం లేకపోవడం, అలాగే సరైన పరీక్షలు నిర్వహించుకోనేందుకు అవకాశాలు లేకపోవడం, డబ్బు లేకపోవడం వంటి కారణాలవల్ల డ్రైవర్లు దృష్టిలోపంతో వాహనాలు నడిపినప్పుడు ప్రమాదాలు జరుగుతాయని, దీనివల్ల డ్రైవర్ల ప్రాణాలతో పాటు, ఇతర ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలను నివారించి వారి ప్రాణాలు కాపాడేందుకు, అలాగే ప్రజల ప్రాణాలను రక్షించేందుకు వట్టిమర్తి వద్ద లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం తో పాటు, గంటలోపే అద్దాలను సైతం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దేశంలో ఏ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఉండరని, ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహన డ్రైవర్లు, దూర ప్రాంతాల నుండి వచ్చే వారి ఉపయోగార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. డ్రైవర్ల దృష్టిని పెంచడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. 2023లో నల్గొండ జిల్లాలో 58 హాట్స్పాట్ కేంద్రాలు ఉండగా, ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల వాటిలో 17 తగ్గించామని, ఈ సంవత్సరం మరింత పటిష్టంగా కృషిచేసి రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తామని అన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, రహదారి భద్రత నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు. జిల్లాలో ప్రతి సంవత్సరం 800 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ దూరం చూపు ,దగ్గర చూపు సమస్యలు ఉండడం, నిరంతరం విధుల్లో ఉంటూ సమయం లేక కళ్లను పరీక్షించుకోలేక, దృష్టిలోపం వల్ల డ్రైవర్లు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇలాంటి ఉచిత కంటి వైద్య పరీక్షల వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగేవని, వీటన్నింటిపై కేంద్రమంత్రితో చర్చించి బ్లాక్ స్పాట్ ను గుర్తించి ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా మార్చడమే కాకుండా, పనులను ప్రత్యేకించి బ్లాక్ స్పాట్స్ను మూసివేసే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. నల్గొండ జాతీయ రహదారిపై డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలు నిర్వహించడం రాష్ట్రానికే ఆదర్శమన్నారు. డ్రైవర్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడారు. డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి,ఆర్టీవో లావణ్య,ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బస్‌డిపో సాధనే ధ్యేయంగా దీక్షలు

## సబ్ డిపో కోసం రిలే నిరాహార దీక్షలు

## డిపో సాధించే వరకు పోరాడుతాం

## డిపో నిర్మాణానికి భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం



తిరుమలగిరి మేజర్ న్యూస్:– తిరుమలగిరి మండలంలో బస్‌డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బస్ డిపో సాధన కమిటి ఆద్వర్యంలో సబ్బండ కులాల దీక్ష చేపట్టారు.అనంతరం కన్వినర్ కడెం లింగయ్య ఎ ా ట్లా డ ు తూ ా తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటుకు డిపో నిర్మాణానికి అవసరమైన భూమి ఇవ్వడానికి దాతలు ముందుకు వచ్చినప్పటికి,గత కొంతకాలంగా స్థానిక ప్రజలు అనేక ఉద్యమా పోరాటలు చేస్తున్న ప్రభుత్వం స్థానిక ప్రజల ఆకాక్షలను గుర్తించడంలో పక్షపాతం వహిస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికే స్థానిక శాసనసభ్యలకు,సంబందిత మంత్రులకు,అధికారులకు వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. తిరుమలగిరిప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష ఆయిన బస్‌డిపో నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్మానాన్ని చేపట్టే వరకు మండలంలోని సబ్బండ వర్గాల ప్రజలు,రాజకీయ నాయకులు,యువజన సంఘాలు , స్వచ్చంద సంస్థలు ,లతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడుతామని తెలిపారు. ఈ ఉద్యమానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని మండల వ్యాప్తంగా బలమైన ప్రజా ఉద్యమాన్ని ఏర్పాటు చేసి డిపో సాధించేవరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి,మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్,మాజీ సర్పంచ్ కందుకూరి సోమయ్య,బిజెపి జిల్లా నాయకులు దీన్‌దయాల్,బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రభు,ఎమ్మార్పిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, యాదగిరి,సందీప్, యాదగిరి, వీరయ్య, గఫర్‌ఖాన్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం



కనగల్,మేజర్న్యూస్ః మండలంలోని రేగట్టే గ్రామానికి చెందిన ఇటివల ఆనారోగ్యంతో మృతి చెందిన గజమల్ల రమేష్ కుటుంబానికి తోటి స్నేహితులు(టెంపుల్ యూత్ సభ్యులు) రూ. 23,000ల ఆర్థిక సాయం ఆదివారం అందజేసారు. కార్యక్రమంలో కారింగు సతీష్,అవగాని రాజు, కట్ట గణేష్,సయ్యద్,పులకరం నాగరాజు,పాలకూరి అశోక్,అవగాని వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



క నగల్,మేజర్న్యూస్ః మండలంలోని బోయినపల్లి గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు మాజీ జడ్పీటిసీలు మందడి రాంచంద్రారెడ్డి, నర్సింగు శ్రీనివాస్‌గౌడ్ ఆద్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి మందడి రాంచంద్రారెడ్డి పార్టీ కండువలు క ప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గానూతల రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, సైదులు,జానయ్య,నాగరాజు, ప్రెమయ్య, రవి,నూనె సైదులు, బొడ్డుపల్లి శ్రీనూ, పరమేష్,బుచ్చాల సైదమ్మ శ్రీనూ,సింగం పెద్దులు పాల్గోన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



కోదాడ, మేజర్న్యూస్ : కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో కళాశాలలో కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు కళాశాల నిర్వాహకులు వసంతలు టాలెంట్ పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగాచదువులను కొనసాగించి ఉన్నత స్థాయిలో ఎదిగి వారి తల్లిదండ్రులకు చదువు నేర్పినటువంటి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి 490 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి ఈనెల 8వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెరిక హాస్టల్ అధ్యక్షుడిగా డాక్టర్ హెచ్.ఆర్.రాజేష్



కోదాడ, మేజర్న్యూస్ : పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పలువురు పెరిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్‌కు నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన అధ్యక్షులు హసనాబాద రాజేష్, గౌరవ అధ్యక్షులు పాయిలి కోటేశ్వరరావులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక కులస్తులంత ఐక్యంగా ఉండి అంతా ఒక తాటిపై నిలబడి ఎలక్షన్లు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెరిక హాస్టల్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక సంఘం నాయకులు కృష్ణా, ప్రభాకర్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్ధన్, రామినేని సత్యనారాయణ, వనం నాగేశ్వర రావు, కేయస్ రావు, బచ్చు శ్రీను, బత్తిని కృష్ణ, బుడిగం కిరణ్, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం



కోదాడ, మేజర్న్యూస్ : నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య తెలిపారు. ఆదివారం కోదాడ మండలం కూచిపూడి గ్రామానికి చెందిన శెట్టి నాంచారయ్య వ్యవసాయ క్షేత్రంలో ప్రస్తుత రబీ సీజన్ లో ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టడంతో సహజ సిద్ద పద్ధతి ఐన జీవామృతం తయారు చేసిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. వరి సాగులో ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండానే మనకు అందుబాటులో ఉన్న సహజ సిద్ద పద్ధతులు పాటించి సాగు చేయవచన్నారు. నేల సారం పెరగాలంటే ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, వాడాలన్నారు. చీడ, పీడల నివారణకు నీమాస్త్రం, వేప గింజల ద్రావణం, ఆవు మూత్రం పేడ కాషాయం పిచికారీ చేస్తే ఎలాంటి పెట్టుబడులు లేకుండానే సమర్ధవంతంగా నివారించవచ్చున్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రతి ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శెట్టి నాంచారయ్య, శెట్టి నరేష్, తులసి నాయక్ పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి

గుర్రంపోడ్, మేజర్న్యూస్ : గుర్రంపోడ్ మండలం శాఖాజిపురం గ్రామానికి చెందిన గిరి సత్తయ్య- జయమ్మ దంపతుల కుమారుడు గిరి సురేష్- సంగీతల కుమార్తె నిహన్వి మొదటి పుట్టినరోజు వేడుక ఆదివారం దర్వేశిపురంరం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని దేవి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండలం పాశంవారిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై చిన్నారి నిహన్విని ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి సతీష్, మాజీ ఉప సర్పంచ్ ముక్కామల సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బెల్లం తేనీరు ఆరోగ్యానికి మేలు

– కంచరకుంట్ల రాంరెడ్డి



చౌటుప్పల్, మేజర్న్యూస్ : బెల్లం తేనీరు తీసుకోవడం వలన ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచరకుట్ల రామ్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక భాస్కర్ థియేటర్ నందు గల నూతనంగా ఏర్పాటు చేసిన బెల్లం తేనీరు దుకాణాన్ని మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కంచరకుంట్ల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాక చిరంజీవిల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం బెల్లం టీ నిర్వాహకులు ఏడవేలి స్వామి విచ్చేసిన అతిథులను సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల మీదనే ఆధారపడకుండా స్వశక్తితో వ్యాపారాలు ప్రారంభించి అభివృద్ధి చెందాలని సూచించారు. బెల్లం తేనీరు దుకాణం వ్యవస్థాపకులు ఏడవెల్లి స్వామి మాట్లాడుతూ సాధారణంగా టీ అంటే చెక్కరతో తయారు చేస్తారు. బెల్లం టీ తాగితే ఆరోగ్యం చాలా బాగుటుందని తెలిపారు. బెల్లం టీ మనుషులు ఆరోగ్యంగా ఉండడానికి దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవెల్లి హరీష్, పిల్ల మల్లేష్, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి, ఎర్రసాని శేఖర్, శివ, శివకృష్ణ, శామల లింగస్వామి, చింతల శ్రీశాంత్, శ్రీకాంత్ నాయక్, బోయ లింగస్వామి, షబ్బీర్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ భజన పోటీల్లో పాల్గొన్న ఎల్లంబాయి బాల భక్త సమాజం



చౌటుప్పల్, మేజర్న్యూస్ : పోచంపల్లి జరిగే శ్రీ పాండురంగ భజన మండలి స్వర్ణోత్సవాల భజన పోటీల్లో ఎల్లంబాయి శివాలయం నుంచి శ్రీ శివ భక్త మార్కండేయ బాల భక్త సమాజం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అధ్యక్షులు పాలాభి బిక్షపతి, మాజీ సర్పంచ్ గుర్రం కొండలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు పొట్ట బత్తిని బాలరత్నం, శ్రీ శివ భక్త మార్కెండేయ బాల భక్త సమాజం అధ్యక్షులు ముషం వెంకటేశం, కమిటీ సభ్యులు కొంగరి శ్రీనివాస్,కేమ శ్రీహరి, తిప్పబత్తిని వెంకటేష్, మేకల యాదగిరి, దూద్యాల శంకర్, పొట్టబత్తిని శ్రీరాములు, కర్నాటి చంద్రశేఖర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



మోతె, మేజర్న్యూస్ : మండల పరిధిలని రావికుంట తండాలో ఎస్టీఎస్‌డిఎఫ్ నిధులు రూ. 1.50 కోట్లతో రావి కుంట తండా నుండి రామ్‌దాస్ తండాకు, సర్వారంలో ఎస్టీఎస్‌డిఎఫ్ నిధులు రూ 2.50 కోట్లతో సర్వారం జడ్పీ రోడ్డు నుండి రాముని తండాకు, సర్వారంలో సిఆర్ఆర్ నిధులు రూ.కోటి 25 లక్షలతో సర్వారం జడ్పీ రోడ్డు నుండి రావిపాడు ఆర్‌అండ్‌బి రోడ్డు వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్ల జీవో వెంటనే విడుదల చేయాలి

## ఏఐటీయూసీ డిమాండ్




చండూరు, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లై హమాలి కార్మికుల జీవో విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సివిల్ సప్లై రేట్ల ఒప్పందం కాలపరమితి ముగిసి సంవత్సరం దాటిపోయింది. అక్టోబర్ నెలలో సెవిల్ సప్లై అధికారులకు యూనియన్ నాయకులకు మధ్య చర్చలు జరిగి రేట్లు పెరిగినప్పటికీ నేటికి కూడా జీవో విడుదల చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం చండూర్‌లో సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద జరిగిన హమాలీ కార్మికుల 3వ రోజు సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్వింటాల్కు 26 రూపాయిలు నుండి 29 రూపాయలకు, ఇతర పెరిగిన రేట్ల జీవో విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోనందుకు సమ్మె చేస్తున్నారని అన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలను ఇబ్బంది గురిచేస్తున్న సివిల్ సప్లై అధికారుల వైఖరి బాధాకరమని అన్నారు. హమాలి కార్మికుల బాధల్ని ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని కోరారు. అధికారుల ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయకపోవడం వల్ల సమ్మె అనివార్యమైందని అన్నారు తక్షణమే జీవ విడుదల చేసి సమ్మెను నివారించి కార్మికులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు కుక్కల నాగరాజు, పగిడిమర్రి రవి,గంట కంపు ధర్మ తేజ, కావాలి రాజు, కావలి సురేష్, కావలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హావనం నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి పసుపు,సుగంధ ద్రవ్యాలతో పంచ కలశ పంచామృతాభిషేక సేవను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు మేళతాళ మృదంగ ధ్వనుల మధ్య శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించడం జరిగింది. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగానిర్వహించారు. హైదరాబాద్ వాస్తవ్యులు బొడ్డు రామకృష్ణారావు వారి ధర్మపత్ని తిరుమలేశ్వరి పుట్టినరోజు సందర్భంగా వారు కుటుంబ సమేతంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశిష్ట కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు శ్రీ స్వామివారి విశిష్ట కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. శ్రీ భ్రమరాంబ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో 3000 మంది భగవత్ బంధువులతో కోటి గోవింద నామ గళార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక సేవా సమితి ఫౌండర్, ప్రెసిడెంట్ ఎం.వి.ఎస్ మహాలక్ష్మి, సమితి సభ్యులు పాల్గొన్నారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 9000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంత రం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారం అద్భుతంగా కొనసాగుతుంది




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం అద్భుతంగా కొనసాగుతుందని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి డోకా లేదని టీ హెూమ్స్ యజమాని వైకుంఠరావు అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని ప్రచారాన్ని ఆపాలని అన్నారు. అంత సజావుగా జరుగుతుందని అన్నారు. యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో టీ హెూమ్స్ వెంచర్‌లో జబర్దస్తీ టీంతో సంక్రాంతి సంబరాలు జరిగాయి. యాదగిరిగుట్టలో భూమి కొనడం భూమిపైన ఇన్వెస్ట్ చేయడం ఎంతో మంచిదని వైకుంఠరావు అన్నారు. త్వరలో వరంగల్ లో ఏర్పాటు రానుందని అటు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టు, ఇటు వరంగల్ ఎయిర్పోర్ట్ మధ్యలో యాదగిరిగుట్టలో భూములు కొంటే మంచి భవిష్యత్తు ఉంటుందని టీ హెూమ్స్ యజమాని వైకుంఠరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రియల్ ఎస్టేట్ కు అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు. సంక్రాంతికి ముందు తమ టీ హెూమ్స్ వెంచర్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వచ్చిందని వైకుంఠరావు అన్నారు. కార్యక్రమానికి వచ్చిన స్థానికులు, నాయకులు, కస్టమర్లకు, ఇన్వెస్టర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. తమ నిర్వహించిన ఈవెంట్ కు ఊహించని ఇంత పెద్ద స్పందన రావడం సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ భూమిపై పెట్టుబడి పెడితే ఎప్పటికైనా మంచి లాభాలు వస్తాయని అన్నారు. తక్కువ ధర ఉన్నప్పుడే భూమి ప్లాటు కొనాలని అన్నారు. తమ వెంచర్లో అన్ని రకాల సౌకర్యాలతో పాటు రోడ్లు ఎలక్ట్రిసిటీ వాటర్ సౌకర్యాలు సమృద్ధిగా కల్పించామని అన్నారు. అదేవిధంగా కస్టమర్లకు లక్కీ డ్రా ద్వారా మంచి విలువైన బహుమతులు అందిస్తున్నామని అన్నారు. తమ వెంచర్లు ప్లాట్లుకున్న ప్రతి కస్టమర్కు అన్ని విధాలుగా లాభాలు వస్తాయని అన్నారు. ఆయన వెంట పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమ గాని రాములు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలు

## స్వర్ణోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## రాష్ట్రస్థాయి భజన పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానం

## ఆకట్టుకున్న గరికిపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనాలు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ పాండు రంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలను ఆదివారము భజన మండలి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సభా వేదిక వద్ద రాష్ట్రస్థాయి భజన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. సాయంత్రము పద్మశ్రీ అవధానశారద డా"గరికిపాటీ నరసింహా రావు హాజరై ఆధ్యాత్మిక ప్రవచనాలను వివరించారు. ఈ సందర్భంగా వారి ప్రవచనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి భజన మండలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేశం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ, శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, భోగ స్వామి, భజన మండలి ఉపాధ్యక్షుడు భారత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్ , సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాధ్, కోశాధికారి కొంగరి పండరీనాథ్, సభ్యులు సీత సత్యనారాయణ,గుర్రం యాదగిరి,గుర్రం సత్యనారాయణ, పొట్టబత్తిని లక్ష్మయ్య, సీత అంజయ్య, గుండు వెంకటేశం, భువనగిరి యాదగిరి, ఎలగందుల సదానందం, ఎలగందుల రవీందర్, నోముల అశోక్, చిట్టిమల్ల లక్ష్మినారాయణ, గుత్తికొండ పెంటయ్య, కొంగరి గోపాలకృష్ణ, గుత్తికొండ నాగేశ్వర్, దేవరకొండ అశోక్, భారత బాలయ్య, ముసునూరి బాలరత్నం, కడవేరు నరేందర్, చెరిపల్లి భాస్కర్, సకినాల సిద్దేశ్వర్, గుర్రం కృష్ణ, భారత గిరివాసు, ఆడెపు బాలకృష్ణ, సీత పాండు, సీత నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు పూర్తిచేసి ఫ్లోరైడ్ భూతాన్ని పారదోలాలి



## ఫ్లోరైడ్ రక్కసికి బలైన వారికి పెన్షన్ అందించాలి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఫ్లోరోసిస్ సమస్య శాశ్వత పరిష్కారం కావాలంటే కృష్ణా జలాలు త్రాగునీరు సాగునీరు అందించినప్పుడే ఫ్లోరోసిస్ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్ అన్నారు. శ్రీశైలం ఎడమ కాలువ ద్వారా సొరంగం ద్వారా నల్గొండ జిల్లాకు బువ్వ పెట్టు, నల్లగొండ బిడ్డలం నేరం ఏమి చేసినాము, నది జలాల నీటికి నోచుకోని పాపం ఏమి చేసినాము అనే నినాదంతో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి 33 సంవత్సరాల పైగా ఎన్నో ఉద్యమాలు ప్రజా వేదికల ద్వారా తమ గొంతుకను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినిపించిన గాని నేటి వరకు ఫ్లోరైడ్ సమస్యకు ఏ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపలేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తే నల్లగొండ జిల్లాకు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుందని డాక్టర్ కంచుకట్ల సుభాష్ అన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి గ్రౌండ్ వాటర్ మోతాదుకు మించి ఎక్కువ ఉన్న ఫ్లోరైడ్ మహమ్మారిని రూపుమాపాలని పేర్కొన్నారు. ప్రాజెక్టులు నత్తనడకగా సాగుతున్నడంతో గ్రౌండ్ వాటర్ వాడే అవకాశం లేకుండా మార్కెట్లో ఫిల్టర్ అవుతున్న నీటిని త్రాగుతూ ప్రజలు మరింత రోగాల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రౌండ్ వాటర్ లో ఫ్లోరేడు అధిక శాతంలో ఉండడంతో పంటల సాగుకు అదే నీటిని వినియోగిస్తూ క్రమక్రమంగా ఫ్లోరైడ్ రాకసికి బలవుతున్నారన్నారు. మర్రిగూడ మండలంలో ఫ్లోరైడ్ నీటిని త్రాగుతుండడంతో ఎనామిల్‌లో డెఫిషియన్సీ వచ్చి యుక్త వయసులోనే పంటిపై గార ఏర్పడుతుందన్నారు. వందల సంఖ్యలో కాళ్లు వంకరగా పోవడంతో ఫ్లోరైడ్ వ్యాధిగ్రస్తులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూమి లోపల నీటిలో ఫ్లోరైడ్ శాతం పూర్తిగా పోవాలంటే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా గొట్టిముక్కల, కిష్టరాయనపల్లి, శివన్నగూడ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తే దేవరకొండ, మునుగోడు నియోజకవర్గంలో మూడు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతానికి బలైన వారికి ప్రభుత్వం 15 వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇండ్లను కట్టించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# ఆలయ అభివృద్ధికి కృషి : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఆందోల్ మైసమ్మ దేవాలయ అభివృద్ధి కృషి చేస్తానని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం అన్నారు. శనివారం మండలంలోని దండు మల్కాపురం గ్రామ పరిధిలోని అందోల్ మైసమ్మ,రామలింగేశ్వర స్వామి దేవాలయల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఆందోల్ మైసమ్మ దేవాలయం చైర్మన్‌గా చిలుకూరి మల్లారెడ్డి, పాలకూర సభ్యులుగా బుర్ర స్వామి, యాదమ్మ, అత్తాపూరం అంజిరెడ్డి, చిట్టెంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, ఎలువర్తి రవీందర్, గుండ్ల అశోక్,ఎల్లంకి రమేష్ చారి, సోమ రాఘవేందర్ రెడ్డి ఫక్కిరూ గణేష్ రెడ్డి, చేపూరి మహేష్, ఈడుదుల పరమేష్ యాదవ్, పబ్బు కిరణ్ గౌడ్‌లను దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించింది. అదేవిధంగా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌గా మల్కాజిగిరి బాబు, పాలకవర్గ సభ్యులుగా ముదిగొండ రమేష్, హరిప్రసాద్, మీసాల బాలమణి, బొమ్మిరెడ్డి లింగారెడ్డిలను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, రామస్వామి, లచ్చిరెడ్డి, అత్తాపురం భూపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి మాజీ ఎంపీటీసి చిట్టెంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇథనాల్ కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలి

## ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు



మోతె, మేజర్‌న్యూస్ : ఈ ప్రాంత ప్రజానీకానికి తీవ్ర నష్టం కలిగించేఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరుతూఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మోతే మండలానికి వచ్చిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరారు. కంపెనీపనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలంశెట్టి గూడెం, కోట పహాడ్, మోతే మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్ తండా, మేకల పాటి తండా, సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఈ ఇథనాల్ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొని ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బంగార%శీ% పండే పంట భూములు బీడు భూములుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు.ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై తక్షణమే స్థానిక ఎమ్మెల్యే అయిన ఉత్తం పద్మావతి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు జోక్యం చేసుకొని అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు మందారి డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య, కొనుకుంట్ల సైదులు, అలుగు బెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా 291 మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి శనివారం క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు. మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు మండల పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

***క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి***

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రోగ్రేసీవ్ టీచర్స్ ఫెడరేషన్ వారు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు వై చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ ఎస్‌పిఎఫ్‌లో రాష్ట్ర స్థాయిలో సేవా పథకమునకు ఎంపిక

## ఎల్లబోయిన జనార్ధన్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన జనార్ధన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఉంటూ సికింద్రాబాద్ రీజినల్ పాస్ పోర్టు ఆఫీసులో 2020 నుండి నేటి వరకు కూడా హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. ఆయన రాష్ట్రస్థాయిలో సేవా పథకం ఎంపికయ్యారు. 27 ఏళ్లుగా ఆయన అనేక ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్‌లో తొలిసారిగా కానిస్టేబుల్‌గా విధులను చేపట్టిన ఆయన పాల్వంచ, తిరుపతితోపాటు పలు ప్రాంతాలలో పనిచేశారు. పనిచేసిన చోటల్లా అధికారుల ప్రశంసలు పొందుతూ వస్తున్నారు. 2017లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం తెలంగాణ స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన అత్యుత్తమమైన ఉద్యోగుల్లో జనార్ధన్ ఒకరు. జనార్ధన్ సేవా పథకానికి ఎంపిక కావడం పట్ల తుంగతుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అలుమ్ని వేడుకలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ తంగడపల్లి పరిధిలోని డాక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో ఆదివారం అలుమ్ని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రారంభం నుండి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి గత మధుర స్మృతులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ ముసుకు మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్న శిఖరాల్లో ఉండాలని వారి కాలేజీలో అన్ని సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఉన్నత విద్య ప్రమాణాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలు సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజయ్ సాహెూ, మాజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రాజు, డాక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు అనంతరెడ్డి రాజేందర్ వసంత జడ ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి శక్తి అభియాన్‌లో పాల్గొన్న పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : శక్తి అభియంలో భాగంగా ఇందిరా ఫెలోషిప్ ఫెలోస్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని గాంధీభవన్లో ఆదివారం నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో మహిళలకు ప్రాతినిధ్యం పెంచాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ దీన్ని తలపెట్టారు. ఈ కార్యక్రమానికి ఆన్‌లైన్‌లో జాతీయ ఇన్చార్జి మనీష్ సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనాభాలో 50% ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో సామాజికములలో విద్యలో ఉద్యోగాలలో ముఖ్యంగా రాజకీయాల్లో 50% ఇవ్వాలని దానికోసం కావాల్సిన శిక్షణ మార్గదర్శకత్వం ఇచ్చిన వారి నాయకురాలుగా చేయడం అన్నది దీనిలో ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర ఫెలోషిప్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ సౌజన్య, తెలంగాణ రాష్ట్ర ఇందిరా ఫెలోషిప్ కోఆర్డినేటర్లు ప్రియాంక విజయలక్ష్మి, అస్మా విజయసాత్విక నిహారిక రమణలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన ఎం.నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితులను గమనించిన గ్రామస్తులు ఆ కుటుంబానికి 17వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న యువకులను కొనియాడారు. గతంలో కూడా ఈ విధంగా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేసిన పరిస్థితులను గుర్తు చేశారు. ఇంకా ముందు ముందు కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందజేస్తామని గ్రామ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట రామకృష్ణ, రవిశంకర్, శివప్రసాద్, మహేష్, రాచకొండ అయోధ్య, పాండవుల లింగయ్య, అశోక్, అన్నమయ్య, నరేష్, కార్తీక్, శ్రీను, వెంకటేశం, రవీందర్, మహర్షి, మన్సూర్ పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం

## బీఆర్ఎస్ నాయకులు గాడుదుల లింగరాజు




నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాడుదుల లింగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధి లోని ఎర్రపహాడ్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులకు రైతు భరోసా 15వేల రూపాయలను ఇస్తామని అబద్ధపు మాటలు చెప్పి ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వకపోవడం బాధాకరమని, మహిళలకు 2500, పెన్షన్ దారులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 పెన్షన్, వంటి పథకాలను చూపించి మోసం చేశారని కావున ప్రజలు గమనించి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ ఎంపీటీసీ గాడుదుల అవిలయ్య, కృష్ణ, మహేష్, సురేష్, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆరోగ్య అధికారికి అభినందనోత్సవం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పూర్వ విద్యార్థుల సంఘం 1986-87 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లి ఆ బ్యాచ్‌కి చెందిన మిత్రులు సామాజిక ఆరోగ్యాధికారిగా ఉద్యోగ విరమణ చేసిన విలువల వటవృక్షం బడుగు శ్రీరాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీవనం.. అను పుస్తకాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు ముక్కుల్లోజు పాండురంగాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాండురంగా చారి మాట్లాడుతూ అంకితభావంతో హృదయపూర్వకంగా పనిచేసే ఉద్యోగులను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బడుగు యాదగిరి,చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులు బడుగు అంజయ్య, శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం ధర్మకర్త బడుగు లక్ష్మయ్య, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు నిమ్మల యాదగిరి, కన్వీనర్ సత్తయ్య, సలహాదారులు అశోక్ కుమార్, బడేటి అశోక్ బాలగోని వెంకటేష్, ఉదరి మోహన్, ఏనుగు కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కందగట్ల ఆనంద్, బొప్పిడి పద్మ, ఎస్.సునీత సుభాషిని వనజ, విజిత, అజిత, జనాభాయ్, రాణి, చిట్టిబాబు, శ్రీనివాస్ వెంకటేష్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసారు. దీంట్లో కళ్యాణ లక్ష్మీ చెక్కులు సుమారు 50,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు 140 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీధర్ గౌడ్, ముక్యెర్ల మల్లేష్ యాదవ్, హేమేంధర్ గౌడ్, భరత్ గౌడ్, బందారపు బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడ వీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం, గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# లీడ్ టుడే చేంజ్ టుమారో

## - డాక్టర్ చావా రాజ్ కుమార్

భువనగిరి, మేజర్‌న్యూస్ : కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచన యువత అవకాశం ఉందిరా ఆకాశమే నీ హద్దురా యంగ్ ఇండియా యంగ్ లీడర్ షిప్. శనివారం రాత్రి భువనగిరి మండలంలోని బండ సోమవారం గ్రామంలో యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ ONE STOP SOLUTION FOR YOUTH ఎన్జీవో ఆర్గనైజేషన్ ప్రారంభించడం జరిగింది దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో యువత వారి లక్ష్యాలు సాధించడానికి కావలసిన దిశా, నిర్దేశాన్ని ఇస్తూ వారి ఎంచుకున్న రంగంలో రాణించడానికి కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ శ్రీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్ మాట్లాడుతూ యువత అభివృద్ధి దేశ అభివృద్ధి అని పేర్కొన్నారు యువత చెడు మార్గాలు వీడండి అనుకున్న లక్ష్యాలు సాధించండి అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ సుధ గాని మహేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం సార్ జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రాజు, సెక్రెటరీ సంపత్ కుమార్ గౌడ్, గాజుల వెంకటేష్, శ్రవణ్ రెడ్డి, దంతూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

# గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మండవ ఉపేందర్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గం గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా వచ్చినారు ఉపాధ్యాయుడు మండ ఉపేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నిక చేసి మాట్లాడారు. నూతన కమిటీ డివిజన్‌లో సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కోదాడ డివిజన్ అధ్యక్షునిగా మండవ ఉపేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొండా శ్రీను గౌడ్, ఉపాధ్యక్షునిగా బట్టపల్లి శ్రీనివాస్, కారింగుల కళ్యాణి, వట్టికూటి సురేష్, గౌరవ అధ్యక్షులుగా బెల్లంకొండ గోవర్ధన్ గౌడ్, కార్యదర్శులుగా మండవ సతీష్, నారగాని సునీత, బెల్లంకొండ కన్నయ్య, బత్తిని రాజీవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్ ఎన్నికల అధికారి పబ్బతి వెంకటేశ్వర్లు జిల్లా గౌరవ అధ్యక్షులు సాయిబాబా ఎన్నికల సమన్వయకర్త గుండు సైదులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమము యుటిఎఫ్ లక్ష్యం

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవం, 11వ మహాసభల జాతాను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం నల్లగొండ యుటిఎఫ్ భవన్‌లో మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ 1974 లో ఏర్పడ్డ యుటిఎఫ్ క్యాడర్లకు ప్రాంతాలకు మేనేజ్మెంట్లకు అతీతంగా ఉపాధ్యాయులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం 50 ఏళ్లుగా కృషి చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 11 రాష్ట్ర మహాసభలు జరిగాయని, రెండవ మహాసభ ఉమ్మడి ఖమ్మంలో, 9వ మహాసభ హైదరాబాదులో, 11వ మహాసభ ఉమ్మడి నల్లగొండలో జరిగాయని అన్నారు. 17వ రాష్ట్ర మహాసభ కాకినాడలో జరుగుతుందని ఆ స్వర్ణోత్సవ మహాసభకు ఖమ్మం, హైదరాబాద్, నల్లగొండ నుండి పతాక జాత బయలుదేరి కాకినాడకు వెళ్తున్నాయని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమ ఉద్యమంలో యుటిఎఫ్ చురుకుగా ఉందని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరియు ప్రభుత్వ రంగ బలోపేతం కోసం నికరంగా నిలబడి అనేక ఉద్యమాలు చేశామని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యమాలకు అండగా నిలిచి నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న నిరాడంబర వ్యక్తి, నిబద్ధత కలిగిన వ్యక్తి, ప్రజా గొంతుక ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని అన్నారు. శాసనమండలిలో తనదైన ముద్ర చూపిస్తూ ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డ వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నాగమణి, శాంతి కుమారి, శ్రీధర్, వెంకటప్ప, రవికుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి, పెరుమాళ్ళ వెంకటేశం, ఎడ్ల సైదులు, మోర్తాల శ్రీనివాసరెడ్డి, నలపరాజు వెంకన్న, గేర నరసింహ, నల్ల నరసింహ, కొమర్రాజు సైదులు గిరి యాదయ్య, పగిడిపాటి నరసింహ, విద్యాసాగర్ రెడ్డి, పి.శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వం దే

## పాలడుగు ప్రభావతి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మహిళల చిన్నారుల భద్రత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. ఈరోజు నల్లగొండలోని బాల భవనంలోవీరనారి ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కుల సాధనకై బాలల రక్షణ కై పోరాడతామన్నారు. మహిళలు బాలల పౌష్టిక ఆహారం అందకపోవడం వలన దేశంలో రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం అందించుటకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని అన్నారు. దేశంలో నానాటికి చిన్నారులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆడపిల్లల నిష్పత్తి రోజురోజుకు తగ్గిపోతుందని తెలిపారు. దీనివలన అనేక దుష్ప్రభావాలు సమాజంపై పడుతుందని తెలిపారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. నేడు మద్యం మత్తు పదార్థాల వలన యువత పెడదారి పడుతుందని తెలిపారు. మద్యం వల్లనే అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం విచ్చలవిడిగా వస్తున్న దృశ్యాలు సీరియల్స్ అశ్లీల సినిమాలతో అనేక ప్రభావాలు మహిళలపై పడి వారికి రక్షణ కరువైందని తెలియజేశారు. వీటిని ప్రభుత్వాలే నియంత్రించాలని కోరారు. ముఖ్యంగా నేడు మహిళలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు దాడులపై సమగ్రంగా చర్చలు జరగవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లల భవిష్యత్తు పైన క్రమశిక్షణ పైన మంచి మార్గం నడవడిక పైన బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని వారి బంగారు భవిష్యత్తుకు ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల



రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకు అతీతంగా నిరుపేదలకు మంజూరు చేస్తామన్నారు. ఈనెల 26 నుంచి రైతు భరోసా నిధులను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బొందుగుల గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, రేగు సిద్ధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసానికి మారుపేరు కాంగ్రెస్

## సట్టు తిరుమలేష్

### రైతు భరోసా ప్రచారం రూ.15 వేలు... అమలు చేస్తామంటుంది రూ.12 వేలు




రాజపేట, మేజర్‌న్యూస్ : అర్హులైన రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రాజపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి మధుసూదన్ రెడ్డి రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల ముందు ప్రజలకు రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ కొద్దిమందికే చేసి రేషన్ కార్డు నిబంధనలు పెట్టి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. 2024 డిసెంబర్ చివరి నాటికి రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదని ఎద్దేవ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేశారని,రైతుబంధు వానాకాలం, యాసంగిరెండు పంటలకు ఇబ్బందులు లేకుండా ఇచ్చారనిగుర్తు చేశారు. మోసానికి మారుపేరు కాంగ్రెస్ అని, రైతు భరోసా ప్రచారం రూ.15 వేలు ఇస్తుంది రూ.12వేలు సిగ్గు సిగ్గు అంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగోకుల జస్వంత్, బొంగోని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, విద్యా వైజ్ఞానిక పదర్శనలు సందర్శించిన పూల రవీందర్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు, వారిలోని సామర్థ్యాలను, ఆలోచనా శక్తిని, నైపుణ్యాలను పెంపొందించడానికి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని మాజీ ఎమ్మెల్సీ పూల రవిందర్ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని డాన్ బోస్కో పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఇన్స్పైర్ విద్యావైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం, రైతులకు ఉపయోగపడే ఆటోమేటిక్ స్టార్టర్ మెషీన్లు, సోలార్ పవర్‌తో బ్యాటరీ ఛార్జింగ్, పాముకాటు నుండి రక్షణ పొందేందుకు రక్షిత షూస్ తయారీ వంటి వందలాది ప్రదర్శనలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమష్టి కృషికి మంచి నిదర్శనమని అన్నారు. ప్రదర్శనలను విద్యార్థులు తిలకించడం ద్వారా కూడా సృజనాత్మక శక్తి పెరిగి కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా విద్యాశాఖకు, నిర్వహణలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జాక్టో సభ్యులు వీరరాఘవులు, తండు భానుప్రకాష్ గౌడ్, కొన్నె శంకర్ గౌడ్, కొంపెల్లి భిక్షపతి, చామల చంద్రశేఖర్, అలీం, వెంకట్ రెడ్డి, పెండెమ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# బాబురావుకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

## ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త కాంగ్రెస్ నాయకులు నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన 25000 వేల రూపాయలు ఆర్థిక సహాయంని ఆదివారం బాబురావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య నాయకులు, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, సామ రామిరెడ్డి, ఆరూరి నరసింహ, కొండూరు భాస్కర్, గోపరాజు పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, పులగూర్ల లింగారెడ్డి, పాలకూర మల్లేశం, చిల్లర స్వామి, సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు, వెంకటేశం బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖేష్ చంద్రకర్ హత్యకు టియూడబ్ల్యూజె హెచ్-143 ఖండన



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌కు చెందిన ఎన్‌డిటివి జర్నలిస్ట్‌గా పని చేసిన ముఖేష్ చంద్రకర్ హత్యను టియూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ముఖేష్ చంద్రకర్ మృతికి సంతాపం తెలిపారు. బీజాపూర్‌కు చెందిన యువ, అంకితభావం కలిగిన జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్య చాలా బాధాకరం, హృదయ విదారకంగా ఉంది. ముఖేష్ నిష్క్రమణ జర్నలిజం వర్గాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది, సమాజానికి తీరని లోటు. ఈ హత్య హేయమైనదని, పిరికిపంద చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖేష్ నడిపే "బస్తర్ జంక్షన్" అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా బస్తర్ ప్రాంతంలోని సమస్యలను వెలికి తీసే క్రమంలో జరుగుతున్న అవినీతిపై అనేక కథనాలను వెలుగులోకి తేవడంతో.. అవినీతిపరులైన కాంట్రాక్టర్లు ముఖేష్ ను హత్య చేశారని, ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి హత్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని, ఈ దుర్ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మంత్రిని కలిసిన ఆర్‌టీఏ సభ్యుడు రాజారెడ్డి



కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని చర్లగౌరారం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కూసుకుంట్ల రాజారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్‌టీఏ సభ్యుడుగా నియమితులైనారు. ఆదివారం రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



గరిడేపల్లి,మేజర్ న్యూస్ః ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఆవిష్కరించి మాట్లాడారు.తెలంగాణ ఏర్పడి దశాబ్ధకాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదన్నారు.అసంఘటిరంగ కార్మికులు వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల పెరుగుదలతో పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రజలు,ప్రజాతంత్రవాదులు, లౌకికవాదులు,మేధావులు ప్రతి ఒక్కరు సిపిఎం పార్టీకి అండగా నిలవాలన్నారు.కార్యక్రమంలో రేవూరి హుస్సేన్,కపిల్,టేకుమట్ల సత్యం,బండ్ల వెంకన్న,పోలేపల్లి లచ్చయ్య,పిట్ట కృష్ణ,గుణగంటి సైదమ్మ,కిరీటమ్మ,స్వప్న,నిమ్మల మౌనిక పాల్గొన్నారు.

# పాలకులు మారిన ప్రభుత్వం మారిన మిషన్ భగీరథ నీరు రాకపాయే....!

- 6 సంవత్సరాలు దాటిన బిందెడు నీళ్లు పట్టుకొని కాలనీ ప్రజలు..?

- సింగారం తూర్పు కాలనీ వాసుల పట్ల చిన్న చూపు ఎందుకో...!

- ఎమ్మెల్యే చొరవతో శాశ్వత పరిష్కారం అయ్యేనా...! - అరి గోస పడుతున్న వృద్ధులు మహిళలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన మిషన్ భగీరథ చుక్క నీరు రావడం లేదని కాలనీవాసులు అవేదన పడుతున్నారు. ఎన్నిసార్లు మిషన్ భగీరథ జిల్లా అధికారులకు, మండల అధికారులకు ఫిర్యాదు చేసిన మా కాలనీ యందు చిన్న చూపు చూస్తున్నారని వృద్ధులు మహిళలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని సింగారం గ్రామం తూర్పు కాలనీ వాసులకు గత ఆరు సంవత్సరాల నుండి మిషన్ భగీరథ నీళ్లు రాక గ్రామ పంచాయతీ దగ్గర ఉన్న ఓకే ఒక నల్లా దగ్గరికి వెళ్లి పట్టుకొని వెళుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మిషన్ భగీరథ నీరు కావాలంటే రాత్రి,పగలు ఆనక ప్రతిరోజు అక్కడికి వెళ్లి పట్టుకొని వస్తున్నామని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. మండలంలోనే మిషన్ భగీరథ మొట్ట మొదటి పైప్ కాలనీకి వేసిన అది వృథా అయిందని బాహాటంగా చర్చించుకుంటున్నారు. దీంతో ఊకొండి మాజీ ఎంపీటీసీ తన కోటా కింద కేవలం మీషన్ భగీరథ నీళ్ల కోసం తూర్పు కాలనీకి ప్రత్యేకంగా కొత్త పైప్ లైన్ వేసిన చుక్క నీరు రాక బూడిదలో పోసిన పన్నీరు అయిందని కాలనీ వాసులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.మునుగోడు మండలంలోనే ఏ గ్రామంలో లేని సమస్య కేవలం సింగారం గ్రామం తూర్పు కాలనీలోనే ఎందుకు ఉన్నదని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. మనసు ఉంటే మార్గం ఉంటుందని ప్రతి సమస్యకు పరిష్కారం దొరకని ఉండదని అంటు న్నారు. ఇట్టి విషయంపై గ్రామానికి ఇప్పటికీ మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్, అధికారులు వచ్చారు, వెళ్ళారు అయిన గానీ మా కాలనీకి నీళ్లు రావడం లేదని ఇంకా ఎవరికి చెప్పుకోవాలనీ మనో వేదనకు గురి అవుతున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మా కాలనీకి నీళ్లు రావాలంటే మా కాలనీలో ప్రత్యేక ఓవర్ హెడ్ ట్యాంక్ ను లేదా ఒక 50 పైపులని మంజూరు చేస్తే వస్తాయని చెప్పకనే చెప్పుతున్నారు. ఇట్టి విషయం ప్రజా ప్రతినిధులకు తెలుసు, మండల సర్వసభ్య సమావేశంలో పలుమార్లు లేవనెత్తిన ఫలితం లేదని అధికారులు తీరు మారకుండా కాలనీ వసూలుకు నీళ్ళని అందించడంలో పూర్తిగా విఫలం అయ్యారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదే పదే అధికారులకు ఆదేశాలను జారి చేసిన కానీ మాకు మాత్రం స్వచ్ఛమైన సురక్షితమైన మిషన్ భగీరథ నీరు రావడం లేదని మనోవేదనకు గురి అవుతున్నారు. ఇకనైనా జిల్లా, మండల అధికారులు తూర్పు కాలనీ వాసులకు ప్రత్యేక ఓవర్ హెడ్ ట్యాంక్ లేదా 50 పైపులు వేసి స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లు అందించాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు. ఇట్టి విషయం శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన మిషన్ భగీరథ సమీక్ష సమావేశంలో అధికారులు ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. ఇకనైనా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకుంటే మా కాలనీ మిషన్ భగీరథ నీళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని లభిస్తుందని కాలనీ వాసులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.

నగరాలకు ధీటుగా

# కోదాడ అభివృద్ధి కావడం అభినందనీయం

వ్యాయామానికి, మానసిక ఉల్లాసానికి స్విమ్మింగ్ పూల్స్

ఆత్మరక్షణకు ఈత నేర్చుకోవాలి

ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : నగరాలకు ధీటుగా కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెంద డం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్‌లో రంగన్న గుడి వెనుక ఏర్పాటు చేసిన రాయల్ స్విమ్మింగ్ పూల్‌ను ఆమె ప్రారంభిం చి మాట్లాడారు. కోదాడలో అత్యధిక సదుపాయా లతో స్విమ్మింగ్ పూల్‌ని ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. స్విమ్మింగ్‌తో శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం కలుగుతాయి అన్నారు. దీర్ఘకా లిక వ్యాధులు ఊబకాయం తగ్గేందుకు స్విమ్మింగ్ దివ్య ఔషధం అన్నారు. వీటితోపాటు ఆత్మరక్షణకు ఈత ఎంతో దోహదపడుతుందన్నారు. నిర్వాహకులు నాణ్యమైన సేవలు అందించి స్విమ్మింగ్ పూల్‌ను అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో టిపిసిసి డెల్గేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ



చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, బాగ్దాద్ ఈదుల కృష్ణయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, మహమ్మద్ అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ ఎమ్మెల్యే అందజేత

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేవరపల్లి ధనమ్మకు నిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5లక్షలు మంజూరయ్యాయని. దీనికి సంబంధించిన ఎల్‌వోసీ చెక్కును ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి భూపాల్ రెడ్డి అప్పిడి లక్ష్మారెడ్డి ఉన్నారు.



